APTEL /25/A2478

# క్రైమ్ కౌంటర్

ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం     తెలుగు దిన పత్రిక

సంపుటి : 01   సంచిక : 51 గుంటూరు, శనివారం 01- 11 - 2025   పేజిలు : 4   వెల. 2 /-

రిపోర్టర్లు కావలెను


క్రైమ్ కౌంటర్

తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో
- జిల్లా బ్యూరోలు
- జిల్లా ఇన్‌చార్జీలు
- నియోజక వర్గ ఇన్‌చార్జీలు
కావలెను.

సంప్రదించవలసిన మా ఫోన్ నంబరు
98497 07349

# సీఎం చంద్రబాబు వార్నింగ్

## పార్టీ లైన్ ఎవరూ దాటినా సహించేది లేదు..



**అమరావతి, అక్టోబర్ 31 (క్రైమ్ కౌంటర్ న్యూస్ ) :** టీడీపీ నేతలకి సంబంధించిన తిరువూరు విభేదాలపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్టీ లైన్ ఎవరూ దాటినా సహించేది లేదని హెచ్చరించారు. తిరువూరు విభేదాలకి సంబంధించి కారణమైన ఇరువురు నేతలు ఎంపీ కేశినేని చిన్ని, ఎమ్మెల్యే కొలికపుడి శ్రీనివాసరావులతో తాను కూడా మాట్లాడుతానని స్పష్టం చేశారు. ఆ తర్వాత కూడా పరిస్థితి చక్కబడకపోతే చర్యలు తప్పవని వార్నింగ్ ఇచ్చారు. ఈ మేరకు క్రమశిక్షణ కమిటీ ఈ విషయాన్ని ఇరువురు నేతలకి చెప్పాలని సూచించారు సీఎం చంద్రబాబు. ఇవాళ(శుక్రవారం) చంద్రబాబు టీడీపీ నేతలతో సమావేశం అయ్యారు. ఈ సమావేశంలో పార్టీకి సంబంధించిన పలు కీలక అంశాలపై చర్చించారు. అనంతరం పార్టీ నేతలతో తిరువూరు విభేదాల గురించి చర్చించారు. తిరువూరు వివాదాన్ని పార్టీ క్రమశిక్షణ కమిటీకి అప్పగించారు.ఎంపీ కేశినేని చిన్ని, ఎమ్మెల్యే కొలికపుడి శ్రీనివాసరావులని పిలిపించి మాట్లాడాలని ఆదేశాలు జారీ చేశారు. అయితే, వచ్చే వారం తర్వాత నుంచి వారంలో ఒకరోజు మొత్తం పార్టీ కేంద్ర కార్యక్రమంలోనే ఉండాలని ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. ఇరువురు అభిప్రాయాలను నోట్ రూపంలో తనకు ఇవ్వాలని ఆదేశించారు. తాను లండన్ నుంచి వచ్చిన తర్వాత ఇరువురిని పిలిపించి మాట్లాడుతానని స్పష్టం చేశారు. సోషల్ మీడియాలో వైసీపీ నెగెటివ్, ఫేక్ ప్రచారం చేస్తుందని చంద్రబాబు దృష్టికి పార్టీ నేతలు తీసుకువచ్చారు. ఈ విషయంపై మనం నిజాలు ఏమిటో ప్రజలకు వివరించాలని చెప్పారు. అవసరమైతే సోషల్ మీడియాలో ఈ విషయంలో అవగాహన ఉన్నవారిని తీసుకోవాలని చంద్రబాబు ఆదేశించారు.కొంతమంది ఎమ్మెల్యేలు సీఎంఆర్ఎఫ్ లేఖలు ఇవ్వడం లేదని సీఎంకు పార్టీ కేంద్ర కార్యాలయం సిబ్బంది చెప్పారు. ఆ ఎమ్మెల్యేలు ఎవరో తనకు నివేదిక ఇవ్వాలని ఆదేశించారు సీఎం. అంత సమయం లేకుండా ఎమ్మెల్యేలు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. ఆ ఎమ్మెల్యేల జాబితా తయారు చేసి తనకు టెలికాన్ఫరెన్స్‌లో అందరిని కలపాలని ఆజ్ఞాపించారు. లండన్ పర్యటన ముగించుకొని వచ్చిన వెంటనే పార్టీ జిల్లా అధ్యక్షులు, రాష్ట్ర కమిటీలను నియమిస్తామని చెప్పారు. జాబితాలు సిద్ధంగా ఉన్నాయని, జాబితాలు తీసుకొని రావాలని టీడీపీ ఏపీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావుకు ఆదేశాలు జారీ చేశారు. తాను ఒక గంట కూర్చొని హోమ్ వర్క్ చేస్తే సరిపోతుందని చెప్పుకొచ్చారు. మొంథా తుఫాను ప్రభావిత ప్రాంతాలకు ఎమ్మెల్యేలు నవంబరు2వ తేదీన మళ్లీ వెళ్లాలని సీఎం ఆదేశాలు జారీ చేశారు. తుఫాను నష్టం అంచనాలు జరిగిందా, లేదా..? పంటల నష్టం అంచనా సరిగా జరిగిందా? లేదా? అనే అంశంపై అధ్యయనం చేయాలని సీఎం చంద్రబాబు ఆదేశాలు జారీ చేశారు.

### మొంథా తుఫానుతో నష్టపోయిన ప్రతి ఒక్కరికీ

# న్యాయం చేయాలి



**అమరావతి, అక్టోబర్ 31 (క్రైమ్ కౌంటర్ న్యూస్ ) :** మొంథా తుఫానుతో నష్టపోయిన ప్రతి ఒక్కరికీ న్యాయం చేయాలని అధికారులకి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ దిశానిర్దేశం చేశారు. కాకినాడ జిల్లా కలెక్టర్, వివిధ శాఖల అధికారులతో ఏపీ సచివాలయంలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పవన్ కల్యాణ్ ఇవాళ(శుక్రవారం) సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తుఫాను అనంతర ఉపశమన చర్యలపై అధికారులకి కీలక ఆదేశాలు జారీ చేశారు డిప్యూటీ సీఎం. కాకినాడ జిల్లా పరిధిలో పంట నష్టం, ఆస్తి నష్టం అంచనాలని పకడ్బందీగా రూపొందించాలని మార్గనిర్దేశం చేశారు. అలాగే, పిఠాపురం నియోజకవర్గంలో వరద ప్రభావిత పరిస్థితిపై ఆరా తీశారు పవన్ కల్యాణ్. కాకినాడ జిల్లా తీర ప్రాంత గ్రామాల రక్షణపై బృహత్ ప్రణాళిక రచించాలని సూచించారు. పంట నష్టపోయిన ప్రతి రైతుకీ న్యాయం జరగాలని ఆదేశించారు. ఏలేరు కాలువ గట్టు పటిష్టతకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలని ఆజ్ఞాపించారు. మల్లవరం పత్తి రైతులకు న్యాయం చేయాలని పవన్ కల్యాణ్ సూచించారు.

# సర్దార్‌కు సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ ఘన నివాళులు




**అమరావతి, అక్టోబర్ 31 (క్రైమ్ కౌంటర్ న్యూస్ ) :** భారత తొలి ఉప ప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఘన నివాళులర్పించారు. సోషల్ మీడియా ఎక్స్ వేదికగా మహనీయుడు సర్దార్‌ను స్మరించుకున్నారు. జాతీయ ఐక్యతకు పునాది వేసిన సుస్థిర జాతి శిల్పి పటేల్ అని ముఖ్యమంత్రి అన్నారు. దేశ ఐక్యతకు సర్దార్ ఎంతో కృషి చేశారని మంత్రి లోకేష్ వెల్లడించారు.

**చంద్రబాబు ట్వీట్..** 'భారత రాజ్యాంగంలో పౌరులకు ప్రాథమిక హక్కులు మాత్రమే కాదు, వాటిని కాపాడే బాధ్యత కూడా ప్రతి పౌరుడిదని బోధించిన మహనీయ దార్శనికుడు... ఉక్కు సంకల్పంతో దేశాన్ని ఏకతాటిపైకి తీసుకువచ్చి, జాతీయ ఐక్యతకు పునాది వేసిన సుస్థిర జాతి శిల్పి... దేశ సమగ్రతకు మార్గదర్శకుడైన సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా ఆ మహనీయుని ఆత్మస్ఫూర్తికి నివాళులు' అంటూ సీఎం చంద్రబాబు ట్వీట్ చేశారు.

**మహనీయుని స్మృతికి నివాళులు: లోకేష్** 'ఉక్కుమనిషి, భారత తొలి ఉప ప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా ఆ మహనీయుని స్మృతికి ఘన నివాళులు అర్పిస్తున్నాను. దేశ ఐక్యతకు కృషిచేసిన వ్యక్తి సర్దార్ వల్లభాయ్ పటేల్. దేశ తొలి హోంమంత్రిగా, ఉప ప్రధానిగా విశేష సేవలు అందించారు. ధృడమైన సంకల్పం, అచంచల నాయకత్వం ఆయన సొంతం. జాతీయ ఐక్యతా దినోత్సవాన్ని పురస్కరించుకుని దేశానికి సర్దార్ వల్లభాయ్ పటేల్ అందించిన సేవలను స్మరించుకుందాం' అంటూ మంత్రి లోకేష్ ఎక్స్‌లో పోస్ట్ చేశారు.

# ఏపీలో దారుణం..

**నెల్లూరు, అక్టోబర్ 31 (క్రైమ్ కౌంటర్ న్యూస్ ) :** బాలికలు, మహిళలు, వృద్ధులపై ఎక్కడో ఒకచోట అత్యాచారాలు జరుగుతూనే ఉన్నాయి. ఒంటరిగా ఉన్న అమ్మాయిలను చిదిమేసేందుకు కీచకులు ఎంతటి దుశ్చర్యకైనా పాల్పడుతున్నారు. అభం శుభం తెలియని చిన్నారులపై కూడా కామవాంఛ తీర్చుకుంటున్నారు. చిన్న పిల్లలనుంచి వృద్ధ మహిళల వరకు ఎవ్వరినీ విడిచిపెట్టడం లేదు. ఒంటరిగా ఉన్న ఆడవాళ్లపై కన్నేసి, కామాంధులు అత్యాచారానికి పాల్పడుతున్నారు. మరికొందరైతే అత్యాచారం చేసి దారుణంగా హత్యలు చేస్తున్నారు. కొంతమంది క్రూరమైన వికృత మృగాళ్లు ఉన్న సమాజంలో ఆడవాళు ఒంటరిగా వెళ్లాలంటే భయపడుతున్నారు. ఇలాంటి ఘటనే మరొకటి జరిగింది. ఆంధ్రప్రదేశ్‌లో మరో దారుణం తీవ్ర కలకలం రేపుతోంది. నెల్లూరు జిల్లా గూడూరు ప్రభుత్వ ఆసుపత్రిలో ఐసీయూలో 8 ఏళ్ల బాలికపై 50 ఏళ్ల వయసున్న వృద్ధుడు అత్యాచారయత్నం చేశాడు. ఆసుపత్రిలో తన తండ్రి వద్ద అటెండర్‌గా బాలిక ఉంటోంది. ఈ క్రమంలోనే ఎవరూ లేని సమయంలో కామాంధుడు దుశ్చర్యకు పాల్పడ్డాడు. దీనిని గమనించిన ఆసుపత్రి సిబ్బంది, అక్కడున్న రోగుల అటెండర్లు సదరు కామాంధుడికి దేహశుద్ధి చేశారు. అనంతరం పోలీసులకు అప్పగించారు. ఈ ఘటపై పోలీసు ఉన్నతాధికారులకు సమాచారం అందడంతో డీఎస్పీ గీతాకుమారి విచారణ చేపట్టారు.

### బాధితుల గురించి మాట్లాడే

# అర్హత జగన్‌కు లేదు..



**అమరావతి, అక్టోబర్ 31 (క్రైమ్ కౌంటర్ న్యూస్ ) :** మొంథా తుఫాన్ బాధితుల గురించి మాట్లాడే.. అర్హత మాజీ సీఎం జగన్‌కు లేదని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ విమర్శించారు. విపత్తు పరిశీలన అంటే రెడ్ కార్పెట్ వేసుకుని తిరిగిన జగన్‌కు ఏం తెలుస్తుందని ఎద్దేవా చేశారు. తుఫాను వల్ల పెద్ద ఎత్తున ప్రాణ నష్టం జరగలేదన్నది జగన్ బాదేమో అని ఘాటు వ్యాఖ్యలు చేశారు. ముందస్తు చర్యల్లో భాగంగా సీఎం చంద్రబాబు సూచనల మేరకు విద్యుత్ శాఖ అప్రమత్తమైందని గొట్టిపాటి తెలిపారు.తుఫాన్ సమయంలో ఏ ఒక్కరికీ ప్రాణ నష్టం జరగకూడదనే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేసిందని మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. దాదాపు 1500 మంది విద్యుత్ శాఖ సిబ్బందిని ముందస్తు చర్యల్లో భాగంగా ప్రభావిత ప్రాంతాలకు పంపించినట్లు పేర్కొన్నారు. నష్టం జరిగిన 24 గంటల్లోనే విద్యుత్ వ్యవస్థను పునరుద్ధరించామని తెలిపారు. దాదాపు 13వేల విద్యుత్ స్తంభాలు, 3 వేల కిలోమీటర్లు మేర కండక్టర్లు, 3 వేల మేర ట్రాన్స్‌ఫార్మర్లు దెబ్బతిన్నాయని మంత్రి వెల్లడించారు.

వ్యవసాయ, ఆక్వాకు సంబంధించి వాలిపోయిన విద్యుత్ స్తంభాలు వంటివి మరో 48 గంటల్లో పునరుద్ధరించేందుకు చర్యలు చేపడుతున్నట్లు మంత్రి రవికుమార్ తెలిపారు. కొన్ని చోట్ల గాలుల వేగం ఎక్కువగా ఉన్నందునే విద్యుత్ సరఫరాను నిలిపివేసినట్లు చెప్పారు. తుఫాన్ సమయంలో విద్యుత్ సిబ్బంది కూడా ప్రాణాలు పణంగా పెట్టి నిర్విరామంగా పని చేశారని గుర్తు చేశారు. ఈ మేరకు ప్రతీ ఒక్క విద్యుత్ సిబ్బందికి మంత్రి గొట్టిపాటి రవికుమార్ మనస్ఫూర్తిగా అభినందనలు తెలియజేశారు.



# మన ఆడకూతుళ్లు యుద్ధ విమానాలు నడుపుతున్నారు..

**న్యూఢిల్లీ అక్టోబర్ 31 (క్రైమ్ కౌంటర్ న్యూస్ ) :** దేశంలో మహిళల భాగస్వామ్యం రక్షణ, అంతరిక్ష, వ్యవసాయ రంగాలతో పాటు అన్ని రంగాల్లోనూ విస్తరిస్తుండటం గర్వకారణమని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రశంసించారు. శుక్రవారం న్యూఢిల్లీలో జరిగిన అంతర్జాతీయ ఆర్య మహాసమ్మేళన్-2025 ను ఉద్దేశించి ప్రధాని మాట్లాడారు. ఆపరేషన్ సిందూర్‌లో రాఫెల్ యుద్ధవిమానాన్ని నడిపిన స్క్వాడ్రన్ లీడర్ శివాంగి సింగ్ పేరును ప్రత్యేకించి ప్రస్తావించారు. 'ఇవాళ మన ఆడకూతుళ్లు యుద్ధ విమానాలు నడుపుతున్నారు' అని హర్షం వ్యక్తం చేశారు. మహర్షి దయానంద్ సరస్వతి 200వ జయంతి, 150 ఏళ్లుగా

2లో

# మన ఆడకూతుళ్లు యుద్ధ విమానాలు నడుపుతున్నారు..

ఆర్యసమాజ్ సేవలకు గుర్తింపుగా జరుగుతున్న జ్ఞాన జ్యోతి ఫెస్టివల్‌లో భాగంగా అంతర్జాతీయ ఆర్య మహాసమ్మేళన్–2025ను నిర్వహించారు. 'రాష్ట్రపతి ద్రౌపది ముర్ము రెండ్రోజుల క్రితం భారత తొలి మహిళా రాఫెల్ పైలట్లలో ఒకరైన స్క్వాడ్రన్ లీడర్ శివాంగి సింగ్‌తో కలిసి రాఫెల్ యుద్ధ విమానంలో ప్రయాణించారు. ఇవాళ మన మహిళలు యుద్ధ విమానాలు నడుపుతున్నారు. డ్రోన్ దీదీలుగా మారి అధునాతన వ్యవసాయాన్ని కూడా ప్రోత్సహిస్తున్నారు. ప్రపంచంలోనే అత్యధిక మహిళా స్టెమ్ గ్రాడ్యుయేట్లు భారతదేశంలోనే ఉండటం మనకు గర్వంగా చెప్పుకోవచ్చు. సైన్స్, టెక్నాలజీ రంగాల్లోనూ న్యాయకత్వ పాత్రను మహిళలు పోషిస్తున్నారు' అని ప్రధాని అన్నారు.

రెండేళ్లుగా నిరంతర మేథోయజ్ఞం

దేశంలో గత రెండేళ్లుగా నిరంతర మేథో యజ్ఞం జరుగుతోందని ప్రధాని ఈ సందర్భంగా పేర్కొన్నారు. గత ఏడాది దయానంద్ సరస్వతి జన్మస్థలమైన గుజరాత్‌తో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించామని, దానికి ముందు మహర్షి దయానంద్ సరస్వతి 200వ జయంతి ఉత్సవాలను ఢిల్లీలోను తాను ప్రారంభించానని, అదే ఈవెంట్‌లో రెండేళ్ల పాటు ఈ మహా యజ్ఞాన్ని కొనసాగించాలని నిర్ణయించామని చెప్పారు. సమాజానికి ఆర్యసమాజ్, స్వామి దయానంద సరస్వతి చేసిన సేవలు ప్రశంసనీయమని అన్నారు. దేశ వైదిక గుర్తింపును, పునరుత్తేజ స్ఫూర్తిని ఈ వేడుకలు ప్రతిబింబిస్తున్నాయని పేర్కొన్నారు.

# పల్నాడు కలెక్టర్ గారిని కలిసిన శాసన సభ్యులు కన్నా గారు





నరసరావుపేట పట్టణం జిల్లా కలెక్టర్ కార్యాలయం నందు . పల్నాడు జిల్లా నూతన కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన శ్రీమతి కృతిక శుక్లా గారిని కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన .సత్తెనపల్లి నియోజకవర్గ శాసన సభ్యులు శ్రీ కన్నా లక్ష్మి నారాయణ గారు

# కొత్తపల్లి పిహెచ్సి ఆకస్మిక తనిఖీ

**పలు రికార్డులను పరిశీలించిన జిల్లా ఆరోగ్యశాఖ వైద్యాధికారి వెంకటేశ్వరరావు**





**గోకవరం క్రైమ్ కౌంటర్ ప్రతినిధి:** గోకవరం మండలం జి. కొత్తపల్లి పి. హెచ్. సి. ని తూర్పుగోదావరి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కె. వెంకటేశ్వరరావు ఆకస్మిక తనిఖీ చేసారు. పి. హెచ్ సి.వైద్యాధికారి డా. తిరన్ ఈ కార్యక్రమం లో ఆయనతో పాటు పాల్గొన్నారు.వరద ప్రభావిత ప్రాంతాలలో వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది గృహదర్శనాలు చేసి వైద్య సేవలు అందించాలన్నారు. మరియు ఎమ్. పి. హెచ్. ఏ లను వారి ప్రాంతాలలో సచివాలయ సిబ్బంది చేస్తున్న క్లోరినేషన్ ను సంబంధిత లాగ్ బుక్ లు తనిఖీ చేసి పి.పి.ఎమ్ కరెక్ట్ గా ఉ ఒడున్నట్లు చూడాలని తెలిపారు.

మరియు కొత్త పల్లి గ్రామములో నూతనముగా నిర్మించబడుచున్న పి. హెచ్.సి ని సందర్శించి వివరాలు అడిగి తెలిసికొన్నారు. స్థానిక హెల్త్ అండ్ వెల్నెస్ సెంటర్ ని తనిఖీ చేసారు. ఈ కార్యక్రమంలో సి. హెచ్. ఓ. జాన్సన్ రాజు, ఎమ్. పి. హెచ్. ఈ. ఓ బి. రాజు, హెచ్. వి. రాజేశ్వరి,ఎమ్. పి. హెచ్. ఏ లు శ్రీను, పవన్, రమణ, అప్పారావు లు పాల్గొన్నారు.

# వాలీబాల్ సెలక్షన్స్ లో రఫ్ఫాడించిన శ్రీ చైతన్య విద్యార్థులు

**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు న్యూస్ :** పెదకాకాని మండలం నంబూరు గ్రామంలో జరిగినటువంటి రాష్ట్రస్థాయి 69 వ ఎస్. జి.ఎఫ్ అండర్–17(బాయ్స్%ఊ%గర్ల్స్) వాలీబాల్ సెలక్షన్స్ లో రఫ్ఫాడించిన పల్నాడు జిల్లా పెదకూరపాడు గ్రామానికి చెందిన జి .ఆర్ .సి .ఆర్. కే శ్రీ చైతన్య స్కూల్ విద్యార్థులు....

గర్ల్స్ విభాగంలో 5మంది మెయిన్ టీమ్,ఒకరు స్టాండ్ బై ప్లేయర్ గా మొత్తం 6 మంది సెలక్ట్ అయ్యారు...

1)సాదినేని నేహా 2)వేముల లక్ష్మీ రేణు 3)దుర్గాక్షర 4)ముఖ్వా స్వప్న 5)వేముల చరిత 6)ధరణి(స్టాండ్ బై) బాయ్స్ విభాగంలో ఇద్దరు సెలక్ట్ అయ్యారు...

1)దుల్ల బ్రహ్మం

2)అనుముల వరుణ్ కుమార్

ప్రైవేట్ స్కూల్ అయినప్పటికీ జి ఆర్ సి ఆర్ కే శ్రీ చైతన్య స్కూల్ డైరెక్టర్ రాము మరియు సిబ్బంది ప్రోత్సహంతో ఎప్పటిలానే విద్యార్థులు రాష్ట్రస్థాయిలో తమ సత్తా చాటారు.



# నేలనంటిన చేలు – రైతులకు కన్నీళ్లు

**బిక్కవోలు క్రైం కౌంటర్ అక్టోబర్ 31.** అనపర్తి లో తుఫాను కారణంగా నేలనంటిన చేలు, రైతులకు భారీ నష్టం ను అనపర్తి మాజీ శాసనసభ్యులు డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి పరిశీలించారు

అనపర్తి నియోజకవర్గం అనపర్తి మండలం అనపర్తి గ్రామంలో 'మొంథా' తుఫాను ప్రభావంతో వరిచేన్లు నేలమట్టం అయ్యాయి. రైతులు భారీ నష్టాన్ని చవి చూశారు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు.

పంటల నష్టం కారణంగా అప్పుల ఊబిలో పడిన రైతులు కూడా ఉన్నారు.

ప్రభుత్వం వెంటనే స్పందించి, రైతుల పంట నష్టానికి తగిన పరిహారం అందించేలా చర్యలు తీసుకోవాలని మాజీ శాసనసభ్యులు డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

రైతుల కష్టాలను తగ్గించేందుకు, ఆర్థిక నష్టాన్ని నియంత్రించేందుకు ప్రభుత్వం ప్రాథమిక చర్యలు చేపట్టాలని అనపర్తి నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో సత్తి రామకృష్ణారెడ్డి (రాంబాబు)(అనపర్తి మండల వైయస్ఆర్‌సీపీ కన్వీనర్, రాష్ట్ర రెడ్డి కార్పొరేషన్ మాజీ డైరెక్టర్), సబ్బెళ్ళ కృష్ణారెడ్డి (అనపర్తి వ్యవసాయ



మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్, తూర్పుగోదావరి జిల్లా వైయస్ఆర్‌సీపీ అధికార ప్రతినిధి), నల్లమిల్లి మురళీ మోహన బాలకృష్ణారెడ్డి (మురళి)(వైయస్ఆర్‌సీపీ అనపర్తి టౌన్ అధ్యక్షులు) తదితర వైయస్ఆర్‌సీపీ శ్రేణులు మరియు రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# స్వదేశీ వస్తువులే ముద్దు విదేశీ వస్తువులు వద్దు: కంబాల

**కళాశాల అభివృద్ధి కంబాల లక్ష రూపాయలు విరాళం**





**గోకవరం అక్టోబర్ 31 క్రైమ్ కౌంటర్ ప్రతినిధి:** భారతదేశం ఆర్థిక అభివృద్ధికి ప్రతి ఒక్కరు స్వదేశీ వస్తువులనే వాడాలని, విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ నాయకులు కంబాల శ్రీనివాసరావు కోరారు. భారత ప్రధాని నరేంద్ర మోడీ పిలుపు మేరకు ప్రతి ఇంటా స్వదేశీ, ఇంటింటా స్వదేశీ అనే కార్యక్రమం గురించి గోకవరం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించారు. తొలిత పాఠశాల ప్రిన్సిపాల్, సిబ్బంది ఆయనకు పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికారు. పాఠశాల అభివృద్ధికి సహకరించాలని కోరగా, స్పందించిన ఆయన లక్ష రూపాయలు విరాళాన్ని ప్రకటించారు. ఈ సందర్భంగా కంబాల శ్రీనివాసరావు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ మన స్వదేశీ వస్తువులను వినియోగించి దేశ ఆర్థిక అభివృద్ధికి దోహదపడాలన్నారు. విదేశి వస్తువులు వాడటం వల్ల ఆయా దేశాల అభివృద్ధి చెందుతున్నాయన్నారు. సాఫ్ట్ డ్రిక్స్ తాగడం మానుకోవాలని అందులో విషపూరిత పదార్థాలు ఉన్నాయన్నారు. మజ్జిగ, కొబ్బరి నీళ్ళు తాగడం అలవాటు చేసుకోవాలని, ఇది ఆరోగ్యానికి కూడా చాలా మంచిది అన్నారు. స్వదేశీ వస్తువులు వాడకం ద్వారా స్థానికంగా ఉండే వ్యాపారస్తులు కార్మికులు, పరిశ్రమలు, వంటివి అభివృద్ధి చెంది, ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయన్నారు. విద్యార్థులు ప్రతిరోజు సరి కొత్తగా ఆలోచించే విధానాన్ని అవలంబించుకోవాలని కోరారు. ప్రతి విద్యార్థి కొత్త, కొత్త విషయాలు నేర్చుకోవడం ద్వారా మానసిక వికాసం, ఆత్మస్థైర్యం పెంపొందించుకోవచ్చు అన్నారు నిన్న మనం ఏంటి, ఈ రోజు ఏంటి, రేపు మనం ఎలా ఉండాలి అని ఆలోచిస్తూ మన ఎదుగుదలను ఎప్పటికప్పుడు అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. ఎప్పటికప్పుడు కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరిస్తూ వాటి ఉపయోగాలను తెలియజేస్తామన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మన దేశాన్ని అభివృద్ధి దిశగా నడిపిస్తున్నారన్నారు. పదోవ స్థానంలో ఉన్న ఆర్థిక వ్యవస్థను ఐదోవ స్థానంలోకి తీసుకు వచ్చి, మూడోవ స్థానానికి పరుగులు పెట్టిస్తున్నారని వివరించారు. ఈ రోజు మన దేశ రక్షణ వ్యవస్థ ప్రతిష్టాత్మకంగా ఉందంటే నరేంద్ర మోడీయే కారణమన్నారు. ఆయన పాలనలో మన దేశం సురక్షితంగా ఉందన్నారు. అనంతరం ఇంటా స్వదేశీ, ఇంటింటా స్వదేశీ స్టిక్కర్లు పంపిణీ చేశారు. అనంతరం తంటికొండ రోడ్డులోని సీఎండీ కార్యాలయం నుంచి దేవిచౌక్ వరకు స్వదేశీ వస్తువులనే వాడాలనే నినాదంతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ సుధాకర్ రెడ్డి, రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు వరసాల ప్రసాద్, పెద్దాడ వెంకన్న దొర, పసల గణేష్, దేశాల నరేష్, నాగ రమేష్, దోసపాటి సుబ్బారావు, మండే గౌతమ్, తటికొండ సురేష్, మణికంఠ, మళ్ల అధిశేషు, గని రాజు, దుర్గారావు, మందపాటి సతీష్, నండూరి దుర్గారావు, పలకం శెట్టి శ్రీను, కేబుల్ రాజు, బాతు ఆనంద్, హర్ష, చందు కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

# సెంట్రల్ విజిలెన్స్ కమిషన్ ప్రతిజ్ఞ చేసిన అచ్చంపేట మండల నాయకులు





**: క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు అచ్చంపేట న్యూస్ :** అచ్చంపేట మండల పరిషత్ కార్యాలయంలో అవినీతి నిర్మూలనపై సెంట్రల్ విజిలెన్స్ కమీషన్ ప్రతిజ్ఞ చేస్తున్న అచ్చంపేట మండలం తెదేపా నాయకులు . ఎంపీపీ భూక్య స్వర్ణమ్మాభాయి రమేష్ నాయక్ మరియు మండల పరిషత్ అధికారి కొయ్య శ్రీనివాస్ , మండల పార్టీ అధ్యక్షులు నందిగం ఆశీర్వాదం, క్లస్టర్ ఇంచార్జ్ బత్తుల శ్రీనివాసరావు, జిల్లా కార్యనిర్వ కార్యదర్శి పార్టీ పాటీబండ్ల బాపిరాజు, డీసీ చైర్మన్ పసుపులేటి పాపిరెడ్డి, వల్లభనేని వెంకటేశ్వరరావు, బోదెలసాంభిరెడ్డి , ఏవో అంబటి రమేష్, సీనియర్ అసిస్టెంట్ శేషగిరి, ఆఫీస్ సిబ్బంది బత్తులగోపి, బాలు నాయక్ తదితరులు

# పాడైన పంటకు ఎకరాకు 30,000 నష్టపరిహారం చెల్లించి రైతన్నను ప్రభుత్వం ఆదుకోవాలి.





## పాటంశెట్టి సూర్యచంద్ర డిమాండ్

**గోకవరం క్రైమ్ కౌంటర్ ప్రతినిధి** మొంథా తుఫాన్ వరదల కారణంగా నీట మునిగిన పంటలను జగ్గంపేట నియోజకవర్గం ఇండిపెండెంట్ %మీూ% అభ్యర్థి పాటంశెట్టి సూర్యచంద్ర నియోజకవర్గంలో వివిధ గ్రామాలలోని రైతులతో కలిసి పరిశీలించారు. ఇటీవల సంభవించిన భారీ వర్షాలు, వరదల కారణంగా తీవ్రంగా నష్టపోయిన రైతన్నలను తక్షణమే ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనేక ప్రాంతాల్లో వరి, మొక్కజొన్న, పత్తి, కూరగాయల పంటలు నీట మునిగి రైతులకు కోలుకోలేని నష్టం వాటిల్లింది. ఆర్థికంగా చితికిపోయిన రైతులను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని, రైతులపై కేవలం సానుభూతి కాకుండా, తగినంత నష్ట పరిహారం అందించి వారికి న్యాయం చేయాలని డిమాండ్ చేసారు. ఈ విషయంలో ఎలాంటి జాప్యం జరిగినా, రైతులు రోడ్డున పడే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. క్రాప్ ఇన్సూరెన్స్ కట్టిన రైతులకు పూర్తి నష్టపరిహారం, ఇన్సూరెన్స్ కట్టని రైతులకు 5000 లేక 10,000 చెల్లించాలానే ప్రభుత్వ నిర్ణయం సరైనది కాదని, ప్రతీ రైతు తరుపున క్రాప్ ఇన్సూరెన్స్ చెల్లించాల్సిన బాధ్యత ప్రభుత్వానిపై ఉంది కాబట్టి ఇలాంటి కంటి తుడుపు చర్యలు కాకుండా నష్టపోయిన ప్రతీ రైతుకు ఎకరాకు 30,000 రూపాయలు వెంటనే విడుదల చేసి రైతులను ఆదుకోవాలని పాటంశెట్టి సూర్యచంద్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.

# మొంథా" తుఫాను వలన అనపర్తి లో 150 కోట్ల పంట నష్టం.ఎమ్మెల్యే నల్లమిల్లి

**బిక్కవోలు క్రైం కౌంటర్ అక్టోబర్ 31.** మొ%శీ%థా" తుఫాను వలన కురిసిన భారీ వర్షాలకు తడిచి,నేల కోరిగి మొలకలు వచ్చిన వరి పంట పొలాలను అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి.పరిశీలించారు.

పంట నష్టపోయిన రైతులను కూటమి ప్రభుత్వం ఆదుకొంటుంది అని ఎమ్మెల్యే నల్లమిల్లి హామీ ఇచ్చారు.

పెదపూడి మండలం గండ్రేడు, పుట్టకొండ,కుమారప్రియం, సంపర,కాండ్రేగుల,శహపురం, కైకవోలు గ్రామాలలో "మొ%శీ%థా" తుఫాను వలన కురిసిన భారీ వర్షాలకు తడిచి, నేల కోరిగి మొలకలు వచ్చిన వరి పంట పొలాలను ఎమ్మెల్యేనల్లమిల్లి రామకృష్ణారెడ్డి.పరిశీలించారు.

ఈ సందర్భంగా అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మీడియా సమావేశంలో మాట్లాడుతూ

ఈరోజు "మొ%శీ%థా" తుఫాన్ వలన పెద్ద ఎత్తున రైతాంగానికి నష్టం ఏర్పడింది.ఇవాళ ప్రభుత్వం రైతులను ఆదుకోవాలని ఉద్దేశంతో ఈరోజు,రేపు పూర్తిస్థాయిలో పంట నష్టాన్ని అంచనా వేయమని ఆదేశాలు ఇచ్చింది.

రైతులను ఆదుకోవాలని ఆలోచనతో ప్రభుత్వం ఇవాళ ముందుకు వెళ్తా ఉ ంది.ముఖ్యంగా ఎప్పుడు ప్రకృతి విపత్తులు ఏర్పడిన చంద్రబాబు నాయుడు పెద్ద ఎత్తున సహాయక కార్యక్రమాలు చేయడం, ముందస్తు చర్యలు చేయడం ప్రజలకు రక్షణగా నిలబడటం ఆయనకు మొదటి నుంచి అలవాటే అదేవిధంగా ఈరోజు కూడా తుఫాను హెచ్చరిక ముందుకొస్తున్న నేపథ్యంలో అధికార యంత్రాంగాన్ని పూర్తిస్థాయిలో సన్నద్ధం చేసి ఎటువంటి ప్రాణం నష్టం, ఆస్తి నష్టం సంభవించకుండా చూసుకొనిన ఘనత చంద్రబాబు నాయుడుది.

అటువంటి పరిస్థితుల్లో ఇవాళ తీవ్రంగా రైతులు నష్టపోయిన పరిస్థితిని కూడా ఆయన దృష్టికి వెళ్ళాలని అధికారులతో చెప్పడం, వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెనాయుడు తో మాట్లాడి క్షేత్రస్థాయిలో ఉన్న వాస్తవాలను పరిస్థితులను వివరించడం జరిగింది.రైతులకు అనుకూలమైన నిర్ణయాలు వాళ్ళు తీసుకోవాలని మాట్లాడటం జరిగింది. వారు కూడా తప్పనిసరిగా వ్యవసాయ శాఖ అధికారులకి



రైతు పక్షపాతిగా నిలబడాలని ఆదేశాలు ఇస్తారని వారు హామీ ఇవ్వడం జరిగింది. ఇవాళ ప్రభుత్వం పూర్తిగా రైతుల పక్షాన ఉంది రైతులను ఆదుకోవడమే ధ్యేయంగా ఉంది. ముఖ్యంగా అనపర్తి నియోజకవర్గంలో నాలుగు మండలాలకు సంబంధించి దాదాపుగా 150 కోట్ల రూపాయల మేరకు పంట నష్టం వాటిల్లింది. నిన్నటి రాత్రి వరకు వేసిన అంచనా వేరు, మరల ఇవాళ కురిసిన భారీ వర్షాల కారణంగా మరింత నష్టం పెరిగే అవకాశం ఉంది.వీట%శీ%న్నిటిని పరిగణలోకి తీసుకొని ప్రభుత్వం పెద్ద ఎత్తున సహాయం చేయడం కోసం మార్గదర్శకాలు కూడా రూపొందించాల్సిన అవసరం ఉంది. తప్పనిసరిగా ఈ విషయాలను అన్నింటిని క్రోడీకరించి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి రైతులకు న్యాయం చేస్తామని ఈ సందర్భంగా శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి.తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు, పెదపూడి మండల కూటమి నాయకులు,గండ్రేడు, పుట్టకొండ, కుమారప్రియం, సంపర, కాండ్రేగుల,శహపురం,కైకవోలు గ్రామాల కూటమి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘన ద్రవ వ్యర్థాల నిర్వహణపై శిక్షణా కార్యక్రమం పాల్గొన్న ఎంపీడీవో రవి




**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు కోసూరు న్యూస్ :** అసిస్టు మరియు ఐటిసి , ఆధ్వర్యంలో క్రోసూరు మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం పంచాయతీ కార్యదర్శులకు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు, సర్పంచులకు డ్వాక్రా యానిమేటర్లకు, సిఆర్పిలకు,



ఘన ద్రవ వ్యర్థాల నిర్వహణపై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు . కార్యక్రమలో అసిస్ట్ కోఆర్డినేటర్ సిహెచ్ శ్రీనివాసరావు పి పి టి ద్వారా ఘన ద్రవ వ్యర్థాలు నిర్వహణపై అవగాహన కల్పించారు . కార్యక్రమంలో ఈఓపిఆర్డి శ్రీనివాసరావు, ఏవో రమణ, అసిస్ట్, మరియు ఐటిసి సిబ్బంది పాల్గొన్నారు

# అమరావతి సిఐ అచ్చయ్య ఆధ్వర్యంలో విద్యార్థులకు పలు అంశాలపై అవగాహన




**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు అమరావతి న్యూస్ :** పల్నాడు జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు అమరావతి మండల సిఐ అచ్చయ్య, మరియు ఎస్ఐ రాజశేఖర్ ఆధ్వర్యంలో శుక్రవారం అమరవీరుల దినోత్సవాన్ని పురస్కరించుకొని అమరావతి పోలీస్ స్టేషన్ లిమిట్స్ లో గల బిఎస్సి నర్సింగ్ కాలేజీ లో వ్యాసరచన పోటీలు, మరియు పల్లోటి కాలేజీ లో సైబర్ క్రైమ్,ఉమెన్ సేఫ్టీ మరికొన్ని అంశాల మీద



అవగాహన కార్యక్రమం నిర్వహించారు అంతేకాకుండా అమరావతి గ్రామంలోని రామకృష్ణ హిందూ హై స్కూల్ విద్యార్థులకు స్థానిక పోలీస్ స్టేషన్లో ఓపెన్ హౌస్ కార్యక్రమం ఏర్పాటు చేసి పోలీస్ స్టేషన్లో జరిగే పనితీరును విద్యార్థులకు వివరించారు .

# నూతన వధూవరులకు దీవెనలు అందించిన కొమ్మలపాటి





**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు పల్నాడు జిల్లా :** తాడికొండ నియోజకవర్గం మేడికొండూరు మండలం సిరిపురం గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ్ మండపం నందు పల్నాడు జిల్లా పెదకూరపాడు నియోజకవర్గ క్రోసూరు మండల ఊటుకూరు గ్రామం వాస్తవ్యులు బోడేపూడి వీరభద్రరావు కుమార్తె నిశ్చితార్థం సందర్భంగా నూతన వధూవరులకు తన ఆశీర్వాదాలు అందజేశారు పల్నాడు జిల్లా అధ్యక్షులు కొమ్మాలపాటి శ్రీధర్ మరియు రాష్ట్ర మహిళా సీనియర్ తెదేపా నాయకురాలు ఊటుకూరు సర్పంచ్ వేగుంట రాణి, నాయకులు కృష్ణమనేని చిన్న, తదితరులు

# ఈ నెల 8 న కోరుకోండలో బౌద్ధోత్సవం

## " కరపత్రాన్ని ఆవిష్కరించిన దళిత నాయకులు.



**గోకవరం అక్టోబర్ 31 క్రైమ్ క్రైమ్ కౌంటర్ ప్రతినిధి:** ఈనెల 8 అనగా శనివారం నాడు భారతీయ బౌద్ధ వారసత్వ సాంస్కృతిక ఉత్సవం ( బౌద్ధోత్సవం ) కార్యక్రమం కోరుకొండ మండలం కాపవరం గ్రామంలో నిర్వహించనున్నట్లు ఈ కార్యక్రమానికి గోకవరం మండలంలో ఉన్న దళితులంతా తరలిరావాలని గోకవరం మండల దళిత పెద్దలు వరసాల ప్రసాద్, గుల్లా ఏడుకొండలు, బూల అబ్బులు, పెరవలి పండు, మడికి మైనర్ రావు, అంబటి అబ్రహం, బత్తిన రామకృష్ణ లు కోరారు. గోకవరంలోని అంబెడ్కర్ కమ్యూనిటీ భవనంలో బౌద్ధోత్సవానికి సంబంధించి కరపత్రాన్ని వీరు ఆవిష్కరించారు.బౌద్ధోత్సవం కరపత్రం ఆవిష్కరణకు ముఖ్య అతిథులుగా బౌద్ధోత్సవం కమిటీ కన్వీనర్ ప్రముఖ అడ్వకేట్ మర్రి బాబ్జి ముఖ్యఅతిథిగా హాజరైయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతరత్న దళితుల ఆరాధ్య దైవం అయినటువంటి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ముని మనవడు ఉపాసక రాజా రత్న అశోక్ అంబేద్కర్ ( బుద్ధిష్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షులు మహారాష్ట్ర. ముంబై) ఈ బౌద్ధోత్సవానికి వస్తున్నారని తెలిపారు. మాదే రామచంద్రరావు,గునిపే ఏడుకొండలు, కొంకి రమేష్, అడ్వకేట్ మోహన్, గుంతి కేశవ,కన్నా బత్తుల రామమోహన్ నత్తల సత్య నారాయణ, నిడమర్తి చినబాబు,నాగారపు నాగరాజు, మెప్పెల్లి జయరాజు,మందపాటి సతీష్, హర్ష తదితర దళిత నాయకులు హాజరై 08 తేదీన కోరుకొండలో జరగబోయే బౌద్ధోత్సవ కార్యక్రమానికి అన్ని వర్గాల నుండి అంబేద్కర్ అభిమానులు తరలివచ్చిహా విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# పేదవారికి ఆరోగ్యశ్రీ ద్వారా వైద్య సేవలు కొనసాగించాలి. -గార్లపాటి దాసు.

**క్రోసూరు...** పేదవారికి ఆరోగ్యశ్రీ ద్వారా వైద్య సేవలు కొనసాగించాలని ఆంధ్రప్రదేశ్ ఎస్సీ ఎస్టీ హక్కుల పరిరక్షణ మండలి రాష్ట్ర గౌరవ అధ్యక్షులు ప్రజాసేవ రత్న అవార్డు గ్రహీత గార్లపాటి దాసు డిమాండ్ చేసినారు శుక్రవారం పత్రిక విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలో టిడిపి కుటమీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటినుండి ఆరోగ్యశ్రీ వైద్య సేవలకు బకాయి పడిన నిధులు 2. 700 కోట్లు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేసినారు. టిడిపి కోటమీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే వైయస్సార్ ఆరోగ్యశ్రీని ఎన్టీఆర్ వైద్య సేవ పేరుతో ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రైవేటు ఆసుపత్రులలో వైద్య సేవలు నిలిచిపోవడం పేద ప్రజలపై ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనం అన్నారు. ఇప్పటికైనా టిడిపి కుటమి ప్రభుత్వం వెంటనే బకాయి నిధులను విడుదల చేసి రాష్ట్రంలోని పేద ప్రజలకు వైద్య సేవలు అందించాలని మరియు తుఫాన్ అనంతరం గ్రామాల్లో అంటు వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలని గార్లపాటి దాసు డిమాండ్ చేసినారు.

# బహుజన రాజ్యాధికారం కోసం కేంద్ర మంత్రి చిరాగ్ పాశ్వన్ తో కలసి పయనిద్దాం

**పల్నాడులో కేంద్ర మంత్రి చిరాగ్ పాశ్వన్ జన్మదిన వేడుకలు .**
**బీహార్ ఎన్నికల్లో 29 సీట్లు కి 29 గెలిపించండి .**
**లోక్ జనశక్తి పార్టీ( రామ్ విలాస్) పల్నాడు జిల్లా అధ్యక్షులు, న్యాయవాది జొన్నలగడ్డ విజయ్ కుమార్**





**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు పల్నాడు జిల్లా :** ఆప్ కీ బార్ యువ బీహార్ లాగే ఆప్ కీ బార్ బహుజన రాజ్యాధికారం కోసం లోక్ జనశక్తి పార్టీ (రామ్ విలాస్ ) జాతీయ అధ్యక్షులు, కుమారుడు కేంద్ర మంత్రి చిరాగ్ పాశ్వాన్ పాటు పడుతున్నారని బహుజనులంతా అయనతో పయనించాలని పార్టీ పల్నాడు జిల్లా అధ్యక్షులు, న్యాయవాది జొన్నలగడ్డ విజయ్ కుమార్ పిలుపునిచ్చారు. కేంద్ర మంత్రి చిరాగ్ పాశ్వన్ 43 వ జన్మదినం సందర్భంగా శుక్రవారం పల్నాడు జిల్లా సత్తెనపల్లి పరివర్తన ఆశ్రమ పాఠశాల్లో జరిగిన వేడుకల్లో ఆయన మాట్లాడారు. యువకుడు, ఉత్సాహవంతుడు తండ్రి రామ్ విలాస్ పాశ్వాన్ వలే దేశవ్యాప్తంగా బహుజన సమస్యల పై అవగాహనతో పాటు రాజ్యాధికారం కోసం పాటుపడుతున్న వ్యక్తి చిరాగ్ పాశ్వాన్ అని ఆయన తో పయనిద్దామని ఆయన పేర్కొన్నారు . బీహార్ లోక్ సభ ఎన్నికలో ఐదు ఎంపీ లకు ఐదు గెలిచారని అదేవిధంగా శాసనసభ ఎన్నికల్లో 29 కి 29 గెలిపించి జన్మదిన సందర్భంగా బహుమతి ఇవ్వాలని బీహార్ ప్రజలను ఆయన కోరారు. పార్టీ బలోపేతంతో పాటు బహుజనుల కోసం రాష్ట్ర అధ్యక్షులు చందోలు సత్యనారాయణ తన వంతుగా పాటుపడుతున్నారని ఆయన కొనియాడారు. అనంతరం చిరాగ్ పాశ్వాన్ 43 వ జన్మదిన కేకును కోసి చిన్నారులకు పంపిణీ చేశారు. ఈ నేపథ్యంలో చిన్నారులు, వృద్ధులకు ఆయన పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు మహంకాళి వెంకట్రావ్, కొరబండి రాబర్ట్, జొన్నలగడ్డ సంజయ్ కుమార్, షేక్. సుభాని, కొరబండి కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# మెంధా తుఫాను ప్రభావంతో దెబ్బతిన్న పంట పొలాలను పరిశీలించిన జిల్లా వ్యవసాయ కేంద్రం అధికారులు



**క్రైం కౌంటర్ న్యూస్ దుర్గి,పులిమెల మాణిక్యం.** పల్నాడు జిల్లా,దుర్గి మండలంలో మెంథా తుఫాను ప్రభావంతో దెబ్బతిన్న మిరప పొలాలను ముటుకూరు,కోలగొట్ల గ్రామాలలో పరిశీలించిన పల్నాడు జిల్లా ఏరువాక కేంద్రం కోఆర్డినేటర్ డాక్టర్ ఎం.నగేష్ ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్.పి.వి. సత్య గోపాల్ రైతులకు తగు సూచనలు ఇచ్చారు.ముందు ప్రధానంగా పొలంలో నిలిచిన నీటిని పూర్తిగా తీసివేయాలి తద్వారా పంట ఎదుగుదలను అవకాశం కల్పించినట్లు అవుతుంది.మల్టి కె. నీటిలో కరిగే ఎరువు ఎకరానికి ఒక కేజీ చొప్పున పంట మీద పిచికారి చేసినట్లయితే మొక్క వెంటనే తట్టుకుంటుంది.ఈ సమయంలో తేమ అధికంగా ఉన్నందున తెగుళ్ళు నివారణకు బైటాక్స్ 20 లీటర్ల తైవాన్ స్ప్రేయార్ కు150 గ్రాములు చొప్పున కలిపి పిచికారి చేసుకోవాలి.దీనితో పాటుగా స్ట్రెపోటు సైక్లిన్ 6 గ్రాములు ఒక 20 లీటర్ల తైవాన్ స్ప్రేయర్ చొప్పున కలిపినట్లయితే బ్యాక్టీరియా ఆకుమచ్చ తెగుళ్లను నివారించుకోవచ్చు.ఈ కార్యక్రమంలో దుర్గి వ్యవసాయ అధికారి అమీర్ రెడ్డి మరియు వి.ఏ.ఏ లు,రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# వైసిపి డైవర్షన్ రాజకీయాలు ఫేక్ ప్రచారాలు మానుకోవాలి కొమ్మాలపాటి



**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు పల్నాడు జిల్లా :** రాష్ట్రంలో విపత్తులు ఉన్న సమయంలో కూటమి ప్రభుత్వం పనిచేయడాన్ని జీర్ణించుకోలేక వైసిపి డైవర్షన్ రాజకీయాలు, ఫేక్ ప్రచారాలకు పాల్పడుతోంది .
జగన్‌రెడ్డి తన హయాంలో మీరు రైతులకు పెట్టిన బకాయిలను కూడా కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత చెల్లించింది
కూటమి ప్రభుత్వం రైతులకు ఎప్పటికీ అండగా ఉంటుంది.
ది పల్నాడు జిల్లా పార్టీ అధ్యక్షుడు కొమ్మాలపాటి శ్రీధర్
రాష్ట్రంలోను, జిల్లాలోను అబద్ధాల తుఫానులు సృష్టించడానికి వైఎస్ఆర్‌సిపి మళ్ళీ కుట్రలు చేస్తోంది. తుఫాన్ ప్రభావం వల్ల రైతులు నష్టపోయి అల్లాడుతుంటే, సాయం చేయాల్సింది పోయి అబద్ధపు ప్రచారాలకు మొదలెట్టడం జగన్ బ్యాచ్‌లకే సాధ్యం అని శ్రీధర్ పేర్కొన్నారు.
రైతు సంక్షేమం గుర్తించి మాట్లాడే అర్హత వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి లేదనీ, పంటల బీమాపై వైసిపి బ్యాచ్ నిస్సిగుగ్గా అబద్ధాలు చెబుతూ రైతుల్లో తీవ్ర ఆందోళనలు సృష్టించడం అన్యాయమన్నారు.
పల్నాడు జిల్లాలో రైతులను ఆదుకోవడంలో కూటమి ప్రభుత్వం ఎప్పుడూ ముందుంటుందన్నారు.
అవాస్తవాలు ప్రచారం చేస్తే ఎలా?
వైసిపి అధికారంలో ఉన్నప్పుడు వరి రైతులకు కనీస మద్దతు ధర లభించలేదనీ, గత ఐదేళ్ళ దాన్యం కొనుగోళ్ళ ప్రక్రియ ఒక ప్రహసనంగా మారింది, ముఖ్యంగా కుంభకోణాల మయంలో తయారైందన్న విషయం మీకు గుర్తులేదా అని ప్రశ్నించారు?
జగన్ పాలనలో ధాన్యం కొనుగోలు చేయాలంటే 75 కేజీల ధాన్యం బస్తాకు రూ. 100 నుంచి 200 వరకు అదనంగా వసూలు చేశారు, మీకు గుర్తులేదా?
ఇప్పుడు కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత ధాన్యం అమ్మిన వెంటనే 48 గంటల్లోనే రైతుల ఖాతాల్లో డబ్బులు పడుతున్నాయి, భవిష్యత్తులో ఇలా పడతాయి కూడా! మీ హయాంలో 3 నెలలకు పైగా జాప్యం చేశారు, మీకు తెలియదా?
జగన్‌రెడ్డి తొలి మూడేళ్ళలో డ్రిప్ సబ్సిడీని పూర్తిగా నిలిపివేశారు.
కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత విత్తన పంపిణీని ఖరీఫ్ మరియు రబీ సీజన్‌లలో అర్హులైన రైతులందరికీ అందించాం అన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కార వేదికలో పాల్గొన్న శాసనసభ్యులు కన్నా గారు





**సత్తెనపల్లి నియోజకవర్గం** సత్తెనపల్లి కార్యాలయం లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో పాల్గొన్న సత్తెనపల్లి నియోజకవర్గ శాసన సభ్యులు శ్రీ కన్నా లక్ష్మి నారాయణ గారు
ప్రజలు తాము ఎదుర్కొంటున్న సమస్యలపై వినతి పత్రాలు అందించారు.
ప్రజల నుండి నేరుగా ఫిర్యాదులను స్వీకరించిన శాసనసభ్యులు కన్నా గారు గత ప్రభుత్వం మాదిరిగా కాకుండా ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు ...
ఈ సందర్భంగా ప్రజలు. నా దృష్టికి పలు సమస్యలు తీసుకొచ్చారు. సమస్యల తక్షణ పరిష్కారానికి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.అందరి సమస్యలు పరిష్కరిస్తామని, హామీ ఇచ్చారు

# పేద ప్రజల పక్షాన మంచి పోరాటాలు చేస్తూ హఠాత్తుగా మరణించిన ఇందుపల్లి రామారావు వర్ధంతి సందర్భంగా పేదలకు ఉచిత కంటి వైద్య శిబిరం





**మంగళగిరి అక్టోబర్ 31 జిల్లా ప్రతినిధి క్రైమ్ కౌంటర్ న్యూస్** జన చైతన్య ప్రచార కమిటీ అధ్యక్షులు మాచర్ల ఏసోబు నాయకత్వంలో సంధ్య కంటి ఆస్పటల్ వారిచే ఉచిత కంటి వైద్య శిబిరం అక్టోబర్ 31 శుక్రవారం ఉదయం 10 గంటలకు హైకోర్టు న్యాయవాది కుమ్మరి కుంట ప్రేమ్ కుమార్ ఆఫీసు నందు ఉచిత నేత్ర వైద్య శిబిరం ప్రారంభించడం జరిగింది. ప్రధమ కంటి ఆస్పటల్ డాక్టర్ కాశి రాజు యాదవ్ ఆయన బృందం నేత్ర వైద్య చికిత్సను ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం మూడు గంటల వరకు పేదలకు కంటి వైద్య శిబిరం అందుబాటులో ఉంచారు ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా లక్ష్మీనరసింహ ఎడ్యుకేషనల్ సొసైటీ వ్యవస్థాపకులు మేకల మోహన్ రావు రిబ్బన్ కట్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు యూఎస్ఎఫ్ఐ భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్ రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ కూర జాన్ బాబు, దళిత క్రైస్తవ మహిళా నాయకురాలు కూర ఝాన్సీ రాణి, సి ఎం డి ఎఫ్ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు నూతక్కి కృష్ణ రేఖ, న్యాయవాది మంగళంపల్లి షమ్మ పాల్, తెనాలి కళ్యాణ్, బిర్నీడి రవి, పల్లె నాగయ్య, నేలపట్ల విజయరావు, మాకం రవి, చిత్రం పడిగేశ్వరరావు, ఇంకా తదితరులు పాల్గొని ఇందుపల్లి రామారావు వర్ధంతి సందర్భంగా పేదలకు ఉచిత కంటి వైద్య శిబిరం కార్యక్రమాన్ని జయప్రదం చేశారు,

# వేటపాలెం మండలం శాంతి నగర్ లో వర్షపు నీరు నిలిచి ప్రజలు తీవ్ర ఇబ్బందులు





**వేటపాలెం క్రైమ్ కౌంటర్ రిపోర్టర్ రత్నం :**బాపట్ల జిల్లా, వేటపాలెం మండలం ు దేశాయిపేట పంచాయతీ పరిధిలోని శాంతి నగర్ దగ్గర ఉన్న వివేకానంద కాలనీ మరియు పరిసర ప్రాంతాల్లో వర్షం నీరు ఇంకా తగ్గకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తూఫాన్ దాటినప్పటి నుండి ఇప్పటివరకు అధికారుల నిర్లక్ష్యం కారణంగా వర్షం నీరు నిలిచి చెరువులా మారిపోయింది.ఇళ్ల చుట్టుపక్కల నీరు నిలిచిపోవడంతో ప్రజలు బయటకు రావడం కూడా కష్టంగా మారింది. చిన్న పిల్లలు, వృద్ధులు, మహిళలు నీటిలో నడవాల్సి వస్తోంది. కాలనీ నివాసులు చింతా సమాధానం కుటుంబం సహా అనేక కుటుంబాలు వర్షపు నీటితో నానా అవస్థలు పడుతున్నారు.ప్రజల ఆరోగ్యానికి ముప్పుగా మారుతున్న ఈ పరిస్థితిని తక్షణమే గుర్తించి సరిచేసి వర్షపు నీటిని బయటకు పంపే చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.స్థానికులు అధికారులను కోరుతూ “ప్రతిసారీ తాత్కాలిక చర్యలు కాకుండా శాశ్వత పరిష్కారం తీసుకురావాలి” అని విజ్ఞప్తి చేశారు.

Published by katikala Vara Prasad. Owned by katikala Vara Prasad. Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006.published at D.no465 Le out no2 .Dodleru Road.Ysr Jagananna colony.Krosuru. Guntur AP. 522410. Editor. Katikala Vara Prasad.RNI APTEL/25/A2478. Ph:9849707349 . email:kvp6858@gmail.com.